మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## తెలంగాణ రాష్ట్రం గొప్ప కళకారుడిని కోల్పోయింది

- సాయిచంద్ మృతి పార్టీకి తిరని లోటు
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న, సాయిచంద్ భార్యను ఓదార్చుతున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 02 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఒక గొప్ప కళకారుడిని కోల్పోయిందని, సాయిచంద్ మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గూర్రంగూడలోని సాయిచంద్ నివాసానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఆయన సతీమణి మర్రి జమున, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డిలు చేరుకొని సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సాయిచంద్ భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2009 తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజలను తనపాటల ద్వారా మేల్కొల్పారన్నారు. జూన్ 6వ తేదీన నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన ప్రగతి సభలో సాయిచంద్ తన ఆటపాటలతో ఉర్రూతలూగించారని ఆయన గుర్తు చేశారు. ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ వెంటే నడుస్తూ నేడు ఆయన ఆశీస్సులతో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ సంస్థ చైర్మన్‌గా ఎన్నికయ్యారని, ఇలా అర్ధంతరంగా చిన్న వయస్సులోనే సాయిచంద్ తన జీవితాన్ని ముగిస్తాడని ఎవ్వరూ ఊహించలేదన్నారు. సాయిచంద్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగాఉంటానని ఆయన భరోసానిచ్చారు. కార్యక్రమంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మా పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

- మధ్యవర్తులైన ఆర్గనైజర్లపై విరుచుకుపడ్డ రైతులు



మధ్యవర్తులను నిలదీస్తున్న రైతులు

**గద్వాల ప్రతినిధి,జులై 02 ప్రభాతవార్త:** మల్దకల్ మండలం బిజ్వార్ గ్రామంలో మేకల్ సోంపల్లి, నేత్వానిపల్లి, ఉలిగేపల్లి వివిధ గ్రామాల రైతులు శ్రీరామ కంపెనీ మధ్యర్తులైన ఆర్గనైజర్లు సత్య రెడ్డి, రాజశేఖర్‌రెడ్డితో సీడ్ కంపెనీలపై మధ్యవర్తులైనటువంటి ఆర్గనైజర్లపై రైతులు విరుచుకుపడ్డారు. ఎప్పుడు లేని విధంగా రైతులకు తీరని నష్టం, ప్రతి ఏడాది సీడ్ విత్తనాలను జూన్ దశలో విత్తులు నాటేవారు.కాని ఈ ఏడాది ఒకనెల ముందుగానే నాటడం వల్ల మొల్లకెత్తకపోవడం అంతంత మాత్రమేజరిగిందన్నారు.అదేవిధంగా వర్షాలు సకాలంలో పడకపోవడం వలన ఉష్ణోగ్రత ప్రభా వం వలన మొక్కలు ఎర్రబడడం జరిగి దాదాపు 70 శాతం రైతన్నలు పంట పొలాలను పీకేయడం జరిగింది.దీంతో పాటుగా కంపెనీ ఇచ్చిన శ్రీరామ రాసి కంపెనీ విత్తనాలు నాటిన రైతన్నలకుమరో బాధకరం. ఆడ విత్తనాలు నాటి దాదాపుగా 50నుండి 60 మధ్య మొగ్గలు పెట్టే దశకు వచ్చిన గాని ఇప్పటికి మగపూత రానందున రైతులు కంపెనీలను నిలదీసి అడుగుతున్నారు. మా రైతన్నలు నష్టపోయిన వారికి కంపెనీలు మధ్యవర్తులు నష్టపరిహారం చెల్లించాలని లేదంటే రైతులందరు ఏకమై కలెక్టర్ కార్యాలయంలో ధర్నాలు చేస్తామని కంపెనీలను, మధ్యవర్తులను హెచ్చరించారు. రైతు సోదరులు మాకున్యాయం చేయాలని కోరారు.

## ఆర్డీఎస్ కెనాల్ ఆధునీకరణ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహాం

**అయిజ,జులై 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింధనూరు గ్రామ సమీపంలో గల ఆర్డీఎస్ కెనాల్ 42 కి.మీ. దగ్గర నుండి 65కి.మీ వరకు82 లక్షలతో చేపట్టిన ఆధునీకరణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే అబ్రహాం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్డీఎస్ కెనాల్‌లో పేరుకుపోయిన జంగల్ కటింగ్ సీల్డ్ స్ట్రక్చర్స్ ఆధునీకరణ పనులు ఆర్డీఎస్ పూర్తి స్థాయిలో నీరందించేందుకు కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుంచి మన ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. ప్రధానంగా రైతు దేశానికి వెన్నముక అని రైతు బాగుంటే దేశం బాగుపడుతుందనే నినాదంతో అబ్కిబార్ కిసాన్ సర్కార్ అంటూ దేశ రైతులకు న్యాయం చేయాలని టిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చేశారని అన్నారు. అలంపూర్ నియోజకవర్గ రైతులకు చిన్నంపల్లి రిజర్వాయర్ పూర్తయితే దాదాపు 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అలాగే సీఎం కెసిఆర్ 368 కోట్లతో మల్లమ్మకుంట రిజర్వాయర్ కూడా మంజూరు చేశారన్నారు. త్వరలోనే భూసేకరణ పూర్తయి పనులు మొదలు పెడతామన్నారు. ఆర్డీఎస్ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీరందించడమే తన అంతిమ లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు,మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఆర్డీఎస్ అధికారులు అజయ్, అన్న సేవాదళం సభ్యులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి గుడిలో ఉత్సవ విగ్రహాల అపహరణ



అపహరణకు గురైన ఉత్సవ మూర్తులు



దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**అయిజ,జులై 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేణిసోం పురం గ్రామంలో వెలిసిన సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం తెల్లవారు జామున ఉత్సవ విగ్రహాలు అపహరణకు గురైనట్లు గ్రామస్తులు గుర్తించారు. పోలీసులకు సమా చారం అందించడంతో వారు రంగ ప్రవేశం చేసి దేవాలయ సమీపంలోని చోరీకి గురైన దేవాలయంతో పాటు పరిసర ప్రాంతంలో వారు తనిఖీలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**పెద్దమందడి,జూలై2, ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన గ్రామ బీఆర్‌ఎస్ కమిటీ అధ్యక్షుడు బందెన్న తల్లి పిడుగు నాగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పాల్గొని నివాళులర్పించి, ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి వెంట బందెన్న కుటుంబ సభ్యులు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వేణు, గట్లఖానాపూర్ సర్పంచ్ కోట్ల వెంకటేష్, శివారెడ్డి, వెంకటయ్య, వెంకటేశ్వర రెడ్డి, శివ, శ్రీను, కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో మన్యంకొండ రోప్‌వే

- స్విట్జర్లాండ్, కొరియా కేబుల్ కార్ కంటే మరింత మెరుగ్గా మనవద్ద ఏర్పాటు చేస్తాం
- దక్షిణ కొరియా కేబుల్ కారులో ప్రయాణించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



రోప్ వే పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 02 ప్రభాతవార్త:** మన్యంకొండ దేవాలయం వద్ద రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా నిర్మిస్తున్న రోప్‌వేను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అంతర్జాతీయ పర్యాటక అధ్యయనంలో భాగంగా దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న మంత్రి ఆదేశంలోని యాసు నగరంలో ఉన్న ప్రఖ్యాత కేబుల్ కారు రోప్‌వేను సందర్శించారు. పర్యటనలో భాగంగా కేబుల్ కార్‌ను పరిశీలించి అందులో ప్రయాణించారు. ప్రస్తుతం మన్యంకొండ వద్ద నిర్మాణంలో ఉన్న రోప్‌వే స్విట్జర్లాండ్ తరహాలో అద్భుతంగా చేపట్టామని యాసూ కేబుల్ కార్ సందర్శన తర్వాత ఈ రెండింటి కంటే ఇంకా అధునాతనగా నిర్మిస్తామని తెలిపారు. దేశీయ పర్యాటకులతో పాటు విదేశీ పర్యాటకులను కూడా ఆకర్షించడమే లక్ష్యంగా మన్యంకొండ రోప్‌వే నిర్మాణంఉండనుందన్నారు.కొండ దిగువన అలివేలు మంగ దేవాలయం,మెయిన్ రోడ్డుకు కుడివైపు నుంచి కొండపైకి సుమారు కిలోమీటరు మేర రోప్‌వే నిర్మించనున్న ఈ రోప్‌వే వల్ల పర్యాటకులు, భక్తుల సంఖ్య మరింతగా పెరుగు తుందని, అందుకు అనుగుణంగా సకల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కొండ దిగువన పర్యాటకుల సౌకర్యం కోసం పెద్ద హరిత పర్యాటక హోటల్ కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎంత ఖర్చు అయినప్పటికి పేదల తిరుపతి మన్యంకొండను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.సంస్కృతీ సంప్రదాయాలు,ఎకో టూరిజం కేంద్రాలు,ఆధ్యాత్మిక కేంద్రాలకు తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఎంతో గుర్తింపు పొందిందన్నారు. సీఎం కెసిఆర్ పర్యాటక అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని ఫలితంగానే అనేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని పేర్కొన్నారు. కాగా కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ రిజర్వాయర్లు,హైదరాబాద్ ట్యాంక్ బండ్, మహబూబ్‌నగర్ ట్యాంక్ బండ్ సహా రాష్ట్రంలోని పలుచోట్ల పర్యాటక సొబగులను పెంచేందుకు దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. మంత్రి వెంట నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్, పర్యాటక శాఖ ఎండి మనోహర్ తదితరులు ఉన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం

- ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలు
- చిన్నారులను అంబట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



వీధి కుక్కల దాడిలో గాయాలైన చిన్నారులు

**లింగాల,జులై02 ప్రభాతవార్త:** వీధి కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కొత్తకుంటపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి సౌడ మోని నాగరాజు కుమారుడు శ్రీధర్ (5) అదేవిధంగా అదే గ్రామానికి చెందిన సల్లంగుల నిరంజన్ కుమారుడు రామ్‌ప్రసాద్ (4) తమ ఇంటి పరిసర ప్రాంతంలో తోటిచిన్నారులతో కలిసి ఆడుకుంటున్నారు. అటుగా వస్తున్న వీధి కుక్కలు ఒక్కసారిగా ఆ ఇద్దరి చిన్నారులపై పడి దాడి చేశాయి. చిన్నారుల శబ్దం విన్న చుట్టు పక్కల వారు చిన్నారులను కుక్కల నుంచి రక్షించి కుక్కలను అక్కడి నుంచి తరిమికొట్టారు. తీవ్రగాయాలైన చిన్నారులు వెంటనే అంబట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చిన్నారులకు ఎలాంటిప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.గ్రామంలో వీధి కుక్కల నుంచి సర్పంచ్,గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కల నుంచివిముక్తి కలిగించుటకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఆలోచన గొప్పగా..ఆచరణ నెమ్మదిగా మన ఊరు మన బడి

**వనపర్తి విద్యా విభాగం,జూలై2,ప్రభాతవార్త:** మన ఊరు మనబడి అనేది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకం. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఫ్లగ్స్‌ప్ ప్రోగ్రామ్ చేపట్టి, మూడు దశల్లో మూడేళ్ల వ్యవధిలో విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలి అని ప్రభుత్వం గొప్ప ఆలోచన చేసినప్పటికీ,ఆచరణ మాత్రం చాలానెమ్మదిగా పనులు కొనసాగుతున్నాయి. మిగతా సంక్షేమ కార్యక్రమాలకు ఇచ్చిన ప్రాధాన్యత, విద్య పట్ల విద్యార్థుల పట్ల, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి, సరికాదని విద్యావేత్తలు మేధావులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 19,84,167 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య నమోదు,



మన ఊరు మన బడి ప్రోగ్రాంలో అందిస్తున్న గ్రీన్ చాక్‌బోర్డు



మన ఊరు మన బడి ప్రోగ్రాం ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ (ఫైల్)

హాజరు కొనసాగింపుతో పాటు దశలవారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల అభ్యసన సామార్థ్యాన్ని మెరుగుపరిచేందుకు మౌలిక వసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో మన ఊరు మన బడి ప్రణాళికకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యా సంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించబడుతుంది. ఇందు కోసం మొదటి దశలో దాదాపు రూ.3,497.62 కోట్లు ఖర్చు చేయనున్నారు. 8 మార్చి 2022 మధ్యాహ్నం 12:15 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా మన ఊరు మన బడి పథకం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక - ఎక్సైజ్ క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్రవిద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కింద 12 రకాల పనులు 1. నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్లు, 2. విద్యుద్దీకరణ 3. తాగునీటి సరఫరా 4. విద్యార్థులు, సిబ్బందికిసరిపడే ఫర్నిచర్,పాఠశాల మొత్తం పెయింటింగ్ వేయడం, 6. పెద్ద చిన్న మరమ్మ తులు 7. గ్రీన్ చాక్ బోర్డులు 8. ప్రహరీ 9. కిచెన్ షెడ్లు, 10. శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూంలు, 11. ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్ 12. డిజిటల్ విద్య అమలు మొదలైనవి అమలు పరచాలి.



డబుల్ డెస్క్ బెంచీలు

## అమ్మవారి ఆశీర్వాదంతో కదిలిన బిజెపి దండు

**బిజెపి జెండా ఆవిష్కరించి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు**

**గద్వాల ప్రతినిధి,జులై 02 ప్రభాతవార్త :** మండలంలో బిజెపి జెండా ఆవిష్కరణ సందర్భంగా జమ్ములమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరణలో జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పాల్గొన్నారు. గద్వాల మండలం పరుమాల, కుర్వపల్లి, కాకులారం,సంఘాల గోన్‌పాడు గ్రామాల్లో బిజెపి జెండా ను బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ కెసిఆర్ ఎన్ని నాటకాలు ఆడినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. దేశంలో,రాష్ట్రంలో ప్రజలు బిజెపి పార్టీ రావాలని కోరుకుంటున్నారన్నారు. అవినీతిమయమైన కెసిఆర్ కుటుంబాన్ని రాష్ట్రం నుండి తరిమేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న మోడీ పరిపాలన తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నాడని రాబోయే ఎన్నికల్లో కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. కెసిఆర్‌కు రైతులపై చిత్తశుద్ధి లేదని, ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పి ఎన్ని సంవత్సరాలు అయిందని కెసిఆర్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. ఉచిత ఎరువులని చెప్పి మోసం చేశాడని అన్నారు. ఎకరాకు 20 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం సబ్సిడి ఇస్తుంది. ఎకరాకు 6 వేల చొప్పున కేంద్రం



జెండావిష్కరణ చేస్తున్న డికె అరుణ



పూజలు నిర్వహిస్తున్న డికె అరుణ

ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. రైతులకు సబ్సిడిలు బందు చేసి రైతు బంధు ఇస్తున్నాడని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దాదాపు యూ రియా బస్తామీద 3 వేలు ఉంటే 300లకు, డిఎపి కూడా దాదాపు 2,500లు, డిఎసి సగం సబ్సిడి ఇచ్చి అన్ని ఎరువులపై కేంద్రం సబ్సిడి భరిస్తుందన్నారు.ఎంతో మంది అమరవీరుల బలిదానాలో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం దోచుకున్న ముఖ్య మంత్రి కెసిఆర్ దేశం మొత్తం అన్ని రాజకీయ పార్టీలకు ఖర్చు పెట్టే అంత డబ్బు కెసిఆర్‌కుఎక్కడి నుండి వచ్చిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గద్దం క్రిష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు,పట్టణ అధ్యక్షుడుబండల వెంకట్‌రాములు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు మిర్జాపురం రామచంద్రారెడ్డి,పూడూరు నరెందర్‌రెడ్డి, బీరెల్లి రాధాకృష్ణరెడ్డి, అనంతపురం విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కుర్వపల్లి తిరుపతి, క్రిష్ణమూర్తి, సంఘాల నాయకులు జయరాములు, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి

**పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు**



**అచ్చంపేట, జూలై 02 ప్రభాతవార్త:** అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ రాములు ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో అందించారు. అచ్చంపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కె.శివకుమార్‌కు రూ.16,500, ఉప్పునుంతల మండలం పిర్వటానిపల్లి గ్రామానికి చెందిన కె.లక్ష్మయ్యకు రూ.40వేలు, వంగూరు మండలం మాచినోనిపల్లి గ్రామానికి చెందిన ఏ.సాలమ్మకు రూ.21వేలు, వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎన్‌సుమతికి రూ.20వేలు, కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన కె.అంజిరెడ్డికి రూ.23,500లు, తలకొండపల్లి మండలం పడకల్‌తాండకు చెందిన ఎం.కొమిటికి రూ.16వేలచొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ రాములు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు.వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయ నిధి ఎంతో పారదర్శకంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## వర్షం కోసం కప్పలకు పెళ్లి

**అలంపూర్, జులై02 ప్రభాతవార్త:** అలంపూర్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో ఆదివారం వర్షంకోసం కప్పలకు పెళ్లి చేసి కాలనీలో ఊరేగింపు చేశారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచినా సరైన వర్షం కురవకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతుండటాన్ని గుర్తించి, కప్పలకు పెళ్లి చేశామని మహిళలు తెలిపారు.అనంతరం వానదేవుడుకు పూజలు చేశారు.కార్యక్రమంలో 9వ వార్డులోని మహిళలు పాల్గొన్నారు.



వర్షం కోసం కప్పలకు పెళ్లి జరిపిస్తున్న దృశ్యం

## పల్లెల అభివృద్ధే ప్రత్యేక లక్ష్యం

**-ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**వంగూరు, జూలై02 ప్రభాతవార్త:** పల్లెలే పట్టణాలకు పట్టుకొమ్మలుగా నిలుస్తూ అభివృద్ధికి దోహద పడేందుకు అన్ని విధాలుగా పల్లెలను అభివృద్ధి చేసి పల్లెల్లో జీవిస్తున్న ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు ప్రత్యేక చొరవ చేపడుతున్నామని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. ఆదివారం వంగూరు మండలంలోని కోనాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.రూ.32లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు, రూ.10లక్షల నిధులతో కల్వర్టు, రంగాపూర్ గ్రామంలో కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర భవనానికి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తూ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరాకుఅంతరాయం కలుగకుండా మౌళిక సదుపాయాలను కల్పించి గ్రామాలాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలను అభివృద్ధి పరిచి పల్లెల్లో జీవిస్తున్న ప్రజల జీవన విధానాన్ని మెరుగు పర్చేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టామని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు చూపుతో వ్యక్తిగత రుణాలను అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి,మండలఅధ్యక్షులు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి,జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, వైస్ ఎంపీపీ సంధ్యా, నాయకులు ఆనంద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- పార్టీ కోసం పనిచేసే యువకులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**అడ్డాకుల,జూలై2,ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ యువజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి యువజన ఆత్మీయ సమ్మేళనానికి దాదాపు 1200 మంది అడ్డాకుల మండల యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీన్సియర్‌గా పార్టీ కోసం పని చేసిన యువకులకు అండగా ఉంటామని తెలిపారు. అవకాశాలు అందరికీ వస్తాయని,నియోజకవర్గంలో సీనియర్ నాయ


యువజన సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు, ప్రజలు, రైతులు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కులు యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. 2014 నుండి ముఖ్యమంత్రి సహకారంతో ఆయా గ్రామాలలో ఏమీ అభివృద్ధి జరిగింది, ఏ ఇంటికి ఏ పథకం వచ్చింది అని గ్రామాలలో యువకులు ప్రజలకు వివరించాలని, సోషల్ మీడియాలో యువత యాక్టివ్‌గా ఉండాలని, ప్రతి పక్షాల నాయకులు చేస్తున్న కుట్రలు తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలని, ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు. అనేక రకాల సంక్షేమ పథకాలను రూపొందించిన మహా నాయకులు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, వేరే పార్టీలకు వాళ్ల బాసులు ఢిల్లీలో ఉంటారు అందుకే కాంగ్రెస్ వాళ్లు బీజేపీ మాటలను నమ్మి మోస పోవద్దని అన్నారు.65వేల మందికిరైతుబంధు ద్వారా రూ.902 కోట్లు అందించామని, 12వేల మందికి కళ్యాణ లక్ష్మి, 10వేల మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించడం జరిగిందన్నారు. ప్రతి నెల 47వేల మందికి పింఛన్లు అందిస్తున్నామని, 100 మందికి ఒక్కొక్కరికి 10 లక్షల యూనిట్ దళితబంధు ద్వారా అందించడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 100 శాతం చెరువులను అభివృద్ధి చేసుకున్నామని అన్ని, వర్ని ముత్యాలపల్లి 18 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, 25చెక్ డ్యామ్‌లు బీటీ రోడ్లు ఘణపురం కెనాల్ ద్వారా అడ్డాకుల మండల రైతులకు సాగునీరు అందిస్తున్నాం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నాం ఇంతకుముందు ఎన్నికల్లో ఎంతకష్టపడి పని చేసామో గుర్తు చేసుకుని అంతకు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు తిరుపతిరెడినడ, ఎంపీపీ నాగార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మదనాపురం మార్కెట్ చైర్మన్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ రంగన్నగౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు జయన్నగౌడ్, సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి,మండల యూత్ ప్రెసిడెంట్ ఎలసరి బాలరాజు, టౌన్ అధ్యక్షులు మహేష్‌యాదవ్, వివిధగ్రామాల సర్పంచులు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## కల్వర్టుల నిర్మాణం కోసం భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే డా.వి.ఎం అబ్రహం

**అలంపూర్, జులై 02 ప్రభాతవార్త:** వడ్డేపల్లి మున్సిపాల్టీ శాంతినగర్‌లో ఆర్డీఎస్ 27 కెనాల్‌పై 2.9 కి.మీ. 3.3కి.మీ.39 కి.మీటర్ల దగ్గర కల్వర్టుల నిర్మాణానికి రూ. 22 లక్షతో భూమిపూజ చేసి ఎమ్మెల్యే అబ్రహం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వర్టుల నిర్మాణ పనులను పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేయాలని అలాగే త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌ను ఆదశించారు. కార్యక్రమంలో మాజీ ఆర్‌డిసి ఛైర్మన్ సీతారాంరెడ్డి, జడ్పీటిసి కాశపోగు రాజు,ఎంపిపి రజితమ్మ,మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జక్కిరెడ్డిపల్లి రవిరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు,తిమ్మప్ప,మార్కెట్ యార్డు డైరెక్టర్ మహేష్, కోయిల్‌దిన్నె శేఖర్, బిఆర్ఎస్ నాయకులు ఆర్డీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## బొటానికల్ గార్డెన్ అద్భుతం

### గార్డెన్‌లో మొక్కలు నాటి నీళ్లు పోసిన సత్యసాయి యువజన విభాగం


మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న సత్యసాయి సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై02 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంలోని డా.బిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ బొటానికల్ గార్డెన్ చాలా అద్భుతంగా ఉందని సత్యసాయి సభ్యులు అన్నారు. డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో మహబూబ్‌నగర్ జిల్లా సత్యసాయి యువజన విభాగం వారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం జిల్లా యువజన విభాగంకో ఆర్డినేటర్ శారద ఆధ్వర్యంలో జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రేమ తరువు మొక్కలు నాటే కార్యక్రమం ఉన్నందున వారు తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో చెట్టు, సంపెంగ, చామంతి, కనకాంబరం, మల్లెలాంటి పూల మొక్కలు నాటారు. వీరికి గార్డెన్ సమన్వయకర్త డా.సదాశివయ్య సాదర స్వాగతం పలికారు. గార్డెన్‌లో మొక్కలు నాటినీళ్లు పోశారు.కార్యక్రమంలో ఆధ్యాత్మిక కన్వీనర్‌రమేష్,రాము, మనోహర్,అనిత,పరిశోధకవిద్యార్థులు రమాదేవి, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షునిగా యువరాజు ఎన్నిక



**ఇటిక్యాల,జులై 02 ప్రభాతవార్త:** మండల బీఎస్పీ పార్టీ నూతన అధ్యక్షునిగా సాతర్ల గ్రామానికి చెందిన యువరాజును నియమిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణకుమార్ నియామక పత్రం అందజేశారు. శాంతినగర్ పట్టణ కేంద్రంలో జరిగినసమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండల పరిధిలోని సాతర్ల గ్రామానికి చెందిన యువరాజును ఇటిక్యాల మండల అధ్యక్షులుగా ఎంపిక చేసినట్లు జిల్లా ఇంఛార్జిఎంజి కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని నూతన మండల పార్టీ అధ్యక్షుడు తెలిపారు.

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న భూత్పూర్ సీఐ


కందూరు రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న భూత్పూర్ సీఐ రజిత

**అడ్డాకుల,జులై2, ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కందూరు గ్రామ శివారులో దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీకందూరు రామలింగేశ్వర స్వామిని భూత్పూర్ సీఐ రజిత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది, పూజారులు గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గువ్వల


మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట,జులై02 ప్రభాతవార్త:** అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల బాబు పదర మండలం రాయలగండి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కంప్రెషర్ పేలడంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో అడ్డాకుల రాచాల, కాటవరం గ్రామాల యువకుల చేరిక

**అడ్డాకుల,జులై2,ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల కేంద్రంలోని కాటవరం, అడ్డాకుల రాచాల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ , బీజేపీ పార్టీలకు చెందిన 150 మంది యువకులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు యువకులు తెలిపారు.


పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## పూర్తయిన ఉదండాపురం బీటి రోడ్డు

- రేపటి నుండి కొత్త బిటి రోడ్డుపై రాకపోకలు

**ఇటిక్యాల,జులై 02ప్రభాతవార్త:** మండల కేంద్రం నుండి ఉదండాపురం గ్రామం వరకు ఐదున్నర కి.మీ.దూరం 3 కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణం శుక్రవారంతో పూర్తయింది. ఈ రోడ్డుపై సోమవారం నుండి వాహనాల రాకపోకలు సాగనున్నాయి. 2018 ఎన్నికల సమయంలో ప్రస్తుత బిటి రోడ్డు గుంతలమయంగామారడంతో రోడ్డు నిర్మాణం కోసం 1కోటి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా ఎన్నికల సమయం కావడంతో రోడ్డు నిర్మాణానికి టెండర్లలో పాల్గొనేందుకు ఎవరు ముందుకు రాలేదు. అనంతరం 2021వ సంవత్సరంలో ఆ నిధులను మండలంలోని శాబాద, చాగాపురం రోడ్డు కు రెండున్నరకిలోమీటర్ల మేర బిటిరోడ్డు నిర్మించేందుకు కేటాయించారు. అయితే ఉదండాపురం, ఇటిక్యాల మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ఐదున్నర కిలోమీటర్ల మేర రోడ్డు పాడైపోయి గుంతలమయంగా మారి ఉండడంతో కొత్తగ ప్రస్తుత మార్కెట్ల రేట్ల ప్రకారం బిటి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ఎంఆర్ఆర్ గ్రాంట్ కింద ప్రభుత్వం 3 కోట్ల 20 లక్షల రూపాయల నిధులుమంజూరు చేసింది.ఈ సందర్భంగా పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు టెండర్లను ఏర్పాటు చేస గుత్తేదారుల నుండి టెండర్లను ఏర్పాటు చేసి గుత్తేదారుల నుండి టెండర్లను ఆహ్వానించింది. దీంతో టెండర్ దక్కించుకున్న మండలానికి చెందిన వారు బిటిరోడ్డు నిర్మాణం ఐదున్నర కి.మీ. మేర చేపట్టారు. ఇందులో 8 కల్వర్టుల నిర్మాణాలు చేపట్టారు. 6సంవత్సరాల పాటు గుంతల మయంగా మారిన


పూర్తయిన ఉదండాపురం, ఇటిక్యాల కొత్త బిటిరోడ్డు

ఉదండాపురం నుండి మండల కేంద్రం వైపు వెళ్లే బిటి రోడ్డు పాడైపోగా ఆరహదారిపైనే ఇటిక్యాల మండలం, గ్రామాలతో పాటు అయిజ, మల్దకల్ మండలాలలోని పలు గ్రామాలకు చెందిన వారు కూడా ఈ రహదారి గుండా ఎర్రవల్లి చౌరస్తా వైపు ప్రయాణించేవారు. ఉదండాపురం, సాతర్ల,వావిలాల,మల్దకల్ మండలంలోని ఏలుకూరు, మల్దకల్, అయిజ మండలంలోని యాపదిన్నె, వెంకటాపురం,అయిజ తదితర గ్రామాల నుండిఎర్రవల్లి చౌరస్తా వైపు ఈరోడ్డుపైనే ఆగ్రామాల ప్రజలు వాహనదారులు అవస్థలు పడి ప్రయాణించేవారు.ఇక బిటి రోడ్డు పూర్తి కావడంతో సోమవారం నుండి వాహనదారులు కొత్తగా పూర్తయిన బిటి రోడ్డుపై ప్రయాణిస్తుండగా వాహనదారులు ఉదండపురం, సాతర్ల, వావివాల, యాపదిన్నె,రేపల్లె,ఎలుకూరుగ్రామాల ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మన్యంకొండలో ఘనంగా తిరుచ్చిసేవ

**దేవరకద్ర,జులై 02 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు.అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో


మన్యంకొండలో స్వామివారి తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పూజారులు

తరలివచ్చారు.ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓశ్రీనివాసరాజు,ప్రధాన పూజారులురాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవే క్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 02 ప్రభాతవార్త:** వాసవీ క్లబ్ డైమండ్ అచ్చంపేట వాసవి క్లబ్, వనిత క్లబ్ అచ్చంపేట వారి ఆధ్వర్యంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు ఆదివారం శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ ఆవరణలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. సేవా కార్యక్రమాలకు ఐఈసీ ఆఫీసర్స్ చీఫ్‌గెస్ట్ వి.ఎన్.విద్యాసంకల్ప, కేసీజీఎఫ్ జూలూరి రమేష్‌బాబు, గెస్ట్ ఆఫ్ఆనర్ వి.ఎన్.సిల్వర్ స్టార్ కేసీజీఎఫ్ కలిమిచెర్ల రమేష్, ఇంటర్నేషనల్ ప్రొగ్రామింగ్ కోఆర్డినేటర్, డిస్ట్రిక్ వి 108 ఎ రీజియన్ 4 చైర్మన్ వీఎన్ కేసీజీఎఫ్ అర్థం శ్రీనివాసులు,రీజన్ సెక్రటరి వీఎన్ కేసీజీఎఫ్ ఓరుగంటి శ్రీనివాసులును క్లబ్‌సభ్యులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల బహుకరణ, నామ మాధవికి నెలకు సరిపడ కిరాణ సరుకులు, 10 మంది నిరుపేదలకు చీరలను, బెడ్‌షీట్స్‌ను అందించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకుల సౌకర్యార్థం కూర్చువడానికి సిమెంట్ బెంచీలను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బిక్కుమాండ్ల వెంకటేష్, పోలిశెట్టి నరేష్, ఒరుగంటి సాయి ప్రసాద్, అర్థం వినోద్‌కుమార్, పోల సాయిరాం, పోల


నిరుపేదలకు సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

స్వామి, ఒరుగంటి హరీష్, వడకట్టు వినోద్‌కుమార్, పోల వెంకటయ్య, అర్థం ప్రభు,దాచేపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్రెసర్ ట్రాక్టర్‌లో అకస్మాత్తుగా మంటలు

### -ఒకరు మృతి... మరోకరికి తీవ్ర గాయాలు

**అచ్చంపేట, జూలై 02 ప్రభాతవార్త:** కంప్రెసర్ ట్రాక్టర్‌లో అకస్మాత్తుగా మంటలు రావడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరోకరికి తీవ్ర గాయాలైన సంఘటన పదర మండల సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. హజీపూర్ గ్రామం నుంచి పదర గ్రామానికి డ్రల్లి ంగ్ చేయడానికి కంప్రెసర్ ట్రాక్టర్ బయలుదేరగా


మంటల్లో కాలిపోయిన ట్రాక్టర్, చనిపోయిన వ్యక్తి

ట్రాక్టర్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెంది ట్రాక్టర్ రెండు భాగాలుగా విడిపోయింది. ఈ ఘటనలో ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం 108లో అచ్చంపేట ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివ రాలుఅడిగి తెలుసుకొని మృతదే హన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## భట్టివిక్రమార్కను కలసిన దేవరకద్ర కాంగ్రెస్ నేతలు

**దేవరకద్ర,జులై 02 ప్రభాతవార్త:** ఖమ్మంలో సిఎల్‌పీ నేత భట్టివిక్రమార్కను ఆదివారం దేవరకద్ర కాంగ్రెస్ నేతలు కలిశారు.ఈ సందర్భంగా ఆయనను వారు ఘనంగా సన్మానించారు.అలాగే భట్టివిక్రమార్క పీపుల్స్ పాదయాత్రకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ప్రేమ్‌సాగర్‌ను కూడ వారు శాలువాకప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్,దేవరకద్ర నేతలు టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రేమ్‌సాగర్‌ను సన్మానిస్తున్న దేవరకద్ర కాంగ్రెస్ నేతలు

## కంబాలపురం శివాలయంలో చోరీ

**శ్రీరంగాపురం,జూలై2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంబాలాపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శివాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుడి యొక్క తాళాలు పగులకొట్టి గుడి హుండీలో రూపాయలు అందాదా రూ.2వేలు, అమ్మ వారి తాళి బొడ్డు బంగారం 1గ్రా. అందాదా రూ.3వేలు గల ఆభరణాలు మొత్తం రూ.5వేలు విలువ గల వస్తువులను దొంగిలించడం జరిగిందని ఆలయ పూజారి కులకర్ణి విజయ భాస్కర్ శర్మ ఆదివారం శ్రీరంగాపురం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కెటి మల్లేష్ తెలిపారు.

## బీజేపీ బూత్ అధ్యక్షుల ముఖ్య సమావేశం


బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపురం,జూలై2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీజేపీ అన్ని గ్రామాల బూత్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్రం నుంచి విస్తారక్ లింగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 9 సం.ల పరిపాలన గురించి కార్యకర్తలకు వివరించడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రతి బూత్ అధ్యక్షుడు ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పనుల గురించి పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి నలవోతుల విష్ణువర్ధన్, చరణ్‌రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో 11 పోచమ్మబోనాల పండుగ



**దేవరకద్ర,జులై 02 ప్రభాతవార్త:** దేవరకద్రలో గ్రామదేవత పోచమ్మ బోనాల పండుగను ఈ నెల 11 జరుపుకోవాలని గ్రామపెద్దలు నిర్ణయించారు. ఈ పండుగను పట్టణ ప్రజలు కలసి కట్టుగా సాంప్రదాయ రీతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అయితే దేవరకద్రలో పోచమ్మబోనాల పండుగను ఎప్పుడు జరుపుకోవాలో ముందుగానే గ్రామపెద్దలు సమావేశమై నిర్ణయించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ పోచమ్మ బోనాల పండుగను ఎప్పుడు జరుపుకోవాలో నిర్ణయించడానికి గ్రామపెద్దలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకొన్నారు. అయితే పోచమ్మ బోనాల వేడుకలకు మందు ఇద్దరి గ్రామదేవతల వేడుకలను నిర్వహించడం ఆనవాయితి. అందులో భాగంగానే ఆదివారం గ్రామదేవత కట్టమీది మైసమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేధ్యాలు సమర్పించారు.అలాగే 7న తాయమ్మ అవ్వ బోనాల పండుగను జరుపుకోవాలని గ్రామపెద్దలు నిర్ణయించారు. చివరగా 11న పెద్ద వేడుకైన పోచమ్మబోనాల పండుగను జరుపుకోవాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. దీనికి గాను అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## నేడు చౌదర్‌పల్లిలో ధ్యాన అఖండజ్యోతి

**దేవరకద్ర,జులై 02 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చౌదర్‌పల్లిలోని సిద్ధవిద్య ద్యానయోగ మందిరంలో సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా అఖండ జ్యోతి,అఖండ ధాన్యంతో పాటు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

## సహకార సంఘం అధ్యక్షులుగా ఆంజనేయులు



**ఊర్కొండ, జూలై02 ప్రభాతవార్త:** ఊర్కొండ మండల పరిధిలోని బొమ్మరాశిపల్లి గ్రామ ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఇటిక్యాల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు పద్మ శివకుమార్, జనరల్ సెక్రటరిగా కాటమోని కృష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ మత్స్యపరిశ్రమ, మత్స్యకారుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.మత్స్య సంపదను పెంపొందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, రుణాలను సద్వినియోగం చేసుకొని తోటి సంఘ సభ్యులకు దోహద పడుతూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అధ్యక్షులుగా నియమించేందుకు సహకరించిన సహకార సంఘం సభ్యులకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సహకార సంఘాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## కోయిల్‌సాగర్ నీటిమట్టం 8 ఫీట్లు

**దేవరకద్ర,జులై 02 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీనీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ నీటిమట్టం ఆదివారం నాటికి 8 ఫీట్లకు పడిపోయింది.ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ స్థోమత 32.5 ఫీట్లు.వేసవికాలం అయిపోవడంతో ప్రాజెక్టులోని నీరు అంతా తగ్గుముఖం పట్టింది.మళ్ళీ వర్షాలు కురిస్తే ప్రాజెక్టులో నీటి నిల్వ స్థోమత పెరిగే అవకాశం ఉంది.దీంతో నీరు లేక ప్రాజెక్టు వెలవెల బోతుంది.

# గర్జించిన మహిళా లోకం..

◆నింగికేగిసిన నిత్యావసర సరుకుల ధరలు ◆కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రోహిణిరెడ్డి ◆అచ్చంపేటలో మహిళా కాంగ్రెస్ ధర్నా, రాస్తారోకో


నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మహిళలు, నాయకులు

**అచ్చంపేట, జూలై 02 ప్రభాతవార్త:** కుటుంబ సభ్యులకు కడుపు నిండా మూడు పూటల బుక్కెడు బువ్వ పెట్టేందుకు ఇల్లాలు పడుతున్న తంటాలు వర్ణణాతీతం. మార్కెట్‌కు వెళ్లి నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి వెళ్తే చేతిలో ఉన్న డబ్బులు సరిపోక నిత్యావసర సరుకుల కొనుగోలుకే అప్పులు చేయాల్సిన పరిస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరులో సామాన్య ప్రజలు విలవిలలాడుతున్న పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రోహిణిరెడ్డి ఆరోపించారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా వెళ్తూ నిత్యావసర సరకుల ధరల నియంత్రణపై నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నాంటాయని, సామాన్య ప్రజలు కుటుంబాన్ని గడపలేక తల్లిదండ్రులు పస్తులుండి కడుపులో పుట్టిన పిల్లలకు మూడు పూటల భోజనాన్ని అందించేందుకు నానా తంటాలు పడుతూ ఆకలితో అలమటిస్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న దుస్థితి అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై భారం మోపుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ గ్యాస్ సిలిండర్, పప్పు, నూనె, నిత్యవసర వస్తువులపై ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ అభివృద్ధి చేస్తున్నామని ప్రగల్భాలుపలుకడం సిగ్గుచేటని ఆమె దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ పేదోడి కడుపు కొడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే కాని డొక్కాడని పేద ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుతున్న నిత్యవసర సరుకుల ధరలు నింగికి ఎగరడంతో ఒక్కపూటకూలి దొరకకపోతే మూడు రోజులు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేద ప్రజల అభివృద్ధికికృషి చేస్తున్నామని, చేస్తున్న ప్రకటనలుప్రకటనలకే పరిమితమయ్యాయని, ఆచరణలో మాత్రం ఎక్కడ అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాజేందర్, ఎంపీపీ లింగమ్మ, కౌన్సిలర్ గౌరి శంకర్, నూరి బేగం, చిట్టెమ్మ, మాజీ సర్పంచ్ అంజమ్మ, ఇందిరమ్మ, సుశీల, మాజీఎంపీపీ రామనాథం, వైస్‌ఎంపీపీ ప్రణిత, కాశన్న యాదవ్, హరినారాయణగౌడ్, యుగేందర్‌గౌడ్, ఖదీర్, మల్లిఖార్జున్, మహబూబ్‌అలీ, రాఘవులు, గణేష్, ముత్యాలు, బాబా, వెంకటయ్య, అజయ్, వినోద్, సాయి, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.


ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## పేదల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

-ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు


చెక్కులను అందజేస్తున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, జూలై 02 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూ.10లక్షల 04వేలకు సంబంధించిన 28 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, రూ.4లక్షలకు సంబంధించి 2 బీఆర్‌ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఉప్పునుంతల మండలం అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన సైదులు, అచ్చంపేట పట్టణానికి చెందిన రమేష్‌లకు ప్రమాద భీమా చెక్కులను ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## హెబ్రోన్ చర్చి అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరు

- మంత్రి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సంఘం సభ్యులు


మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతిని సన్మానిస్తున్న చర్చి సంఘం సభ్యులు

**వనపర్తి టౌన్, జూలై2, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలోని మారెమ్మ కుంటలో ఉన్న హెబ్రోన్ చర్చి అభివృద్ధి కొరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రూ.5 లక్షలు మంజూరు చేయడంతో మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతిని చర్చికి ఆహ్వానించి సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండారు కృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ డి.డానేలు, సంఘం పెద్దలు విజయ్‌కుమార్, గిదిమోన్‌ఎలీషా, బబ్లు, సువర్ణ, జేరుష క్రైస్తవులు పాల్గొన్నారు.

## గార్లపాడు మండల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**కోయిల్‌కొండ, జులై 02 ప్రభాతవార్త:** గార్లపాడు మండల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మండల సాధన సమితి నేత జెఏసి కో కన్వీనర్ వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారంతో రిలే నిరాహార దీక్షలు 162వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ గార్లపాడును రెండవ మండలంగా ప్రకటించేందుకు అన్ని అర్హతలు కలిగి ఉందన్నరు.10 గ్రామ పంచాయతీల తీర్మానాలుఉన్నాయని, ప్రభుత్వ కార్యాలయాల కోసం భూమిసైతం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గార్లపాడు గ్రామాన్ని రెండవ మండలంగా ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలం కోసం ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు మండలాన్ని వెంటనే ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు దమాయపల్లి వెంకటేష్, కృష్ణయాదవ్, రవి, పేటరాజు, రఘునాయక్, గొల్ల బుడ్డన్న, మల్లేష్ యాదవ్, అంజియాదవ్, సురెందర్‌గౌడ్, రవి, వసీం, మోహన్‌గౌడ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెఏసి నేత వెంకటరామిరెడ్డి

## చిన్నంబావి మండల నూతన ఎస్ఐ కృష్ణఓబుల్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**చిన్నంబావి, జూలై2, ప్రభాతవార్త:** చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్. కృష్ణ ఓబుల్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకల పాలు, జూదం, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. మండ లంలో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను తీసుకొస్తామన్నారు. గ్రామాలలో ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్యూటీ చేస్తామని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బందినూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ వసూరాం నాయక్ నాగర్‌కర్నూల్ ఎస్పి ఆఫీస్‌కి బదిలీపై వెళ్లారు.

## సంక్షేమ పథకాల కరపత్రాల పంపిణీ


ఇంటింటికి బీజేపీ సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీజేపీ నాయకులు

**పెద్దమందడి, జూలై2, ప్రభాతవార్త:** దేశప్రధాని నరేంద్రమోడీ 9 సం.ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తు పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో ఇంటింటికి సంక్షేమ వివరణలతో కూడిన కరపత్రాలను బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం నుండి హైవేరి జిల్లా నుండి రవిచంద్ర పురోహిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బూత్ కమిటీలను పరిశీలిస్తు ఇక్కడి సమస్యలను తెలుసుకుంటూ ప్రతి రోజు రిపోర్టు జాతీయ నాయకులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముప్పారి చెన్నయ్య, మండల అధ్యక్షులు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సతీష్, సహాయక్ రాము, దొడగుంటపల్లి బూత్ అధ్యక్షులు రామచంద్ర చారి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సబ్ జూనియర్ ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

ముఖ్య అతిథిగా ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్, జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై02 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు సిగ్నల్‌గడ్డ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) గ్రౌండ్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలికల సబ్ జూనియర్ ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్చర్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్, జడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి 60మంది బాలికలు ఎంపికలలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా నేటి నుండి బాలికలకు శిక్షణ కోచ్‌ల ద్వారా ఇవ్వనున్నారు. శిక్షణ తర్వాత ఈనెల 8,12 తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో జరిగే 12వ రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టుగా 25 మంది బాలికలను పంపనున్నారు. ఫుట్‌బాల్ శిక్షణ శిబిరం నిర్వాహకులకు వార్డు కౌన్సిలర్ రఘురాంగౌడ్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ బాధ్యులు గజానంద్, నగేష్, కిశోర్, భానుకిరణ్, నికేశ్, రామకృష్ణ, కృష్ణ, మోయిన్, శ్రీనివాసులు, శిక్షణ శిబిరం కోచ్‌గా సోని వ్యవహరిస్తున్నారు.


బాలికల జట్టుతో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత


సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, జులై 02 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని బోయలగూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులు వెంకటమ్మ తండ్రి రామలింగయ్యకి చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి కింద రూ. 18 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, బిఆర్‌ఎస్ పార్టీనాయకులు గద్వాల తిమ్మప్ప, శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన బ్యాంకు మేనేజర్ బుచ్చన్నను సన్మానించిన వైస్ చైర్మన్


పదవీ విరమణ పొందిన బ్యాంక్ మేనేజర్ బుచ్చన్న దంపతులను సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్, జూలై2, ప్రభాతవార్త:** గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్‌గా గతంలో గుమ్మడంలో , పెబ్బేరులో ప్రస్తుతం కోదాడలో బ్యాంకు మేనేజర్‌గా 25 సం.లుగా పనిచేసి పదవీ విరమణ పొందిన సందర్భంగా స్థానిక ఎంఐఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ బుచ్చన్న దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. పేద ప్రజలకు రుణాలు ఇవ్వడంలో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడంలో బుచ్చన్న కీలకపాత్ర పోషించాడని నిష్పక్షపాతంగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తు రైతులకు చేదోడు వాదోడుగా ప్రభుత్వ రుణాలు అందించేందుకు కృషి చేసిన మేనేజర్‌ను కాగితాల లక్ష్మి నారాయణతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాతిగాల లక్ష్మి నారాయణ, నవీన్, నరేష్, నందకిషోర్, నాగరాజు , పావని తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన అసమర్ధుడు కేసీఆర్

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య

**వనపర్తి టౌన్, జూలై2, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించినప్పుడు మిగులు బడ్జెట్ గల ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ఐదు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టివేసిన అసమర్థుడు కేసీఆర్ అని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య మండిపడ్డారు. ఆదివారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు మెట్‌పల్లిలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బీజేపీ సంక్షేమ పథకాల వివరణతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధికై అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు పరుస్తు ఉంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి కేసీఆర్ అసమర్ధ పాలనతో అస్తవ్యస్త నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. తెలంగాణ సాధనలో మమేకమైన సబ్బంద వర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోకం పాండు, సింగనమోని రాఘవేంద్ర, రంగం రవి, రంగం వెంకటేష్, రంగం వెంకటస్వామి, సింగనమోని రమేష్, రంగం శ్రీకాంత్, గోకం వెంకటేష్, గోకం సత్యం, మూడవత్ హన్మ నాయక్, కేతేపల్లి రాములు పాల్గొన్నారు.


మెట్‌పల్లిలో ఇంటింటి ప్రచారంలో బీజేపీ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

## బాధిత కుటుంబానికి పరామర్శ


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 02 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన పి.మల్లేష్ (31) ప్రమాదవశాత్తు మద్దిఖాన్ చెరువులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భూత్పూర్ ఎంపిపి డా. కదిరె శేఖర్‌రెడ్డి ఆదివారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 5 వేల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. పార్టీ పరంగా అండగా ఉంటామని మనోధైర్యం చెప్పారు. తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

- బీజేపీ కేంద్ర పరిశీలకులు సోమేష్ ఉప్పనల్

**చిన్నంబావి, జూలై2, ప్రభాతవార్త:** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడ్డ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కర్ణాటక కు చెందిన బీజేపీ కేంద్ర పరిశీలకులు సోమేష్ ఉప్పనల్, శ్రీధర్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బీజేపీ బలోపేతం కావడానికి చేయాల్సిన కార్యక్రమాలను వివరిస్తు బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బూత్ కమిటీలతో కూడిన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గ్రామ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వివరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని అందుకోసమే ప్రజలకు అర్థమయ్యే విధంగా బూత్ కమిటీలు గ్రామ స్థాయి కమిటీలు మండల స్థాయి కమిటీలు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల బీజేపీ అధ్యక్షులు జగ్గారెడ్డి శ్రీధర్‌రెడ్డి, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి బొగ్గు కురుమయ్య, కర్ణాటకకు చెందిన కేంద్ర పరిశీలకులు సోమేష్ ఉప్పనల్, శ్రీధర్, చిన్నంబావి మండల బీజేపీ ఇంచార్జీ కాటంమల్లికార్జున, దిడ్డి వెంకటయ్య, నరేష్, స్వాములు, మండల కార్యకర్తలు, బూత్ స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశమైన బూత్ కమిటీ సభ్యులు

## విశ్వబ్రాహ్మణులందరికీ రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలి


మాట్లాడుతున్న విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు

**వనపర్తి టౌన్, జూలై2, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడి దగ్గర రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు పరమేశ్వరచారి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులు చేసుకుని జీవించే విశ్వబ్రాహ్మణ జాతి పంచ వృత్తుల వారికి వడ్ల, కమ్మరి, కంచరి, శిల్పి, స్వర్ణకార వృత్తులు చేసుకునే ఐదు వృత్తుల వారికి అందరికీ లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయాలని అన్నారు. రాష్ట్ర నాయకులు బ్రహ్మచారి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం గతంలో విశ్వ బ్రాహ్మణ జాతికి 250 కోట్ల రూపాయలు ప్రకటించి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయనందున ఇప్పుడైనా విశ్వ బ్రాహ్మణ గురించి దరఖాస్తు చేసుకున్న విశ్వబ్రాహ్మణులందరికీ లక్ష రూపాయల సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు వెంకటాచారి నాయకులు సత్యనారాయణచారి, జిల్లా కోశాధికారి మాధవచారి, మల్లేష్ ఆచారి, హిమవంతు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి కృషి చేసే నాయకుడు కెసిఆర్

గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, జులై 02 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలో గట్టు మండల పరిధిలోని ఆరగిద్ద గ్రామానికి చెందిన నర్సింహులుకు దళతబంధు లబ్ధిదారులకు ఎంపికైన 10 లక్షల వ్యయంతో శివ కోళ్లఫారం మంజూరైంది. యూనిట్‌ను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ దళితుల కోసం దళితబంధు ప్రవేశపెట్టడం జరిగిందని ప్రపంచంలో ఏ ప్రధానమంత్రికి ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్‌కు రావడం జరిగిందన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగాలని దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టి దళితులు ఆర్థికంగా ఎదగాలని దళితులు కూడా నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని గతంలో ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారు తప్ప వారికి ఏ మాత్రం కూడా ఇలాంటి ఆర్థిక సంబంధించిన పథకాలను, ప్రయోజనాలు చేపట్టలేదు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ దళితులకోసం ప్రత్యేకంగా దళితబంధు, అదేవిధంగా ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దళిత మహిళలకు కుట్టు మిషన్లు, కుటీర పరిశ్రమలకు సంబంధించిన పరికరాలను అందజేస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలిచిన నాయకుడు సీఎం కెసిఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు బజారి, అలీ, శేఖర్, హనుమంతు, మధుసూదన్‌రెడ్డి, జయన్న, ఆనంద్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నవాబ్‌పేట సంతలో సందడి చేసిన ఎమ్మెల్యే

**నవాబ్‌పేట, జులై 02 ప్రభాతవార్త :** నవాబ్‌పేట మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. నవాబ్‌పేట మండలానికి ఆదివారం అంటే ఒక ప్రత్యేకమైన రోజు ఆదివారం సంత అంటే దాదాపు 20 నుంచి 30 గ్రామాల నుంచి రైతులు పండించిన కూరగాయలు సంతలో తెచ్చి విక్రయిస్తుంటారు. మండల పర్యటనలో భాగంగా సంతలో రైతులందరిని పలకరిస్తూ వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ స్వయంగా తనే రైతులతో కూరగాయలు ఎమ్మెల్యే కొనుగోలు చేశారు.


కూరగాయలు కొనుగోలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## బాధిత కుటుంబానికి పరామర్శ


నివాళులర్పిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి

**పెద్దమందడి, జూలై2, ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన గ్రామ బీఆర్‌ఎస్ కమిటీ అధ్యక్షుడు బందెన్న తల్లి పిడుగు నాగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పాల్గొని నివాళులర్పించి, ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి వెంట బందెన్న కుటుంబ సభ్యులు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వేణు, గట్లఖానాపూర్ సర్పంచ్ కోట్ల వెంకటేష్, శివారెడ్డి, వెంకటయ్య, వెంకటేశ్వర రెడ్డి, శివ, శ్రీను, కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు దరఖాస్తు చేసుకోండి

**వనపర్తి టౌన్, జూలై2, ప్రభాతవార్త:** బెస్ట్‌అవైలబుల్ పాఠశాలలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని నుషిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను 1వ, 5వ తరగతులలో ప్రవేశాల కోసం ఈనెల 15వ తేదీ సాయంత్రం 5గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారాలను ఐడీవోసీ కాంప్లెక్స్ రూమ్ నంబర్ 114లోని తమ కార్యాలయంలో పొందాలన్నారు. 20వ తేదీన లక్కీ డిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. గ్రామీణ విద్యార్థులతల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఒకలక్ష 50వేలలోపు ఉండాలన్నారు. అర్బన్ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయంరూ.2 లక్షలలోపు ఉండాలన్నారు. వనపర్తి జిల్లావాసులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ఎస్‌సి కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

**మనూర్, జులై 2, ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఎస్‌సి కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రూ. 5 లక్ష లతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే గ్రామంలో సిసి రోడ్డును నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, సర్పంచ్ భీమా, డీలర్ మోహన్, నాయకులు శ్రీను, నర్సింలు పాల్గొన్నారు.

## దాత రాజు సహకారంతో పూర్తయిన కళ్యాణ మండపం



దాత పులిమామిడి రాజును సన్మానిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

**సదాశివపేట, జులై 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో పురాతన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో కళ్యాణ మండపాన్ని బిఆర్‌ఎస్ నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు సహకారంతో (12లక్షలు) నిర్మాణం పనులు పూర్తి చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కూర్చునే స్థలం లేదని, వివాహాలకు ఇబ్బందిగా ఉందని ఆలయ కమిటీ పులిమామిడి రాజు దృష్టికి తేగా వెంటనే స్పందించి 12లక్షలతో మండపాన్ని పక్షం రోజుల్లో నిర్మింపచేసి ఆలయానికి అప్పగించారు. ఆదివారం ఆలయంలో రాజు దంపతులను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. అర్చకులు రాజు దంపతులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి ఆశీర్వచనాలు చేసి తీర్ధ ప్రసాదాలు అందచేశారు.

## గ్రామ సుభిక్షం కోసం మైకోడ్‌లో హోమాలు



మైకోడ్ గ్రామంలో హోమాలు నిర్వహిస్తున్న భక్తులు

**మనూర్, జూన్ 2, ప్రభాతవార్త:** సకాలంలో వర్షాలు కురిసి పంటల దిగుబడి పెరిగి రైతులు సంతోషంగా ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని మండలంలోని మైకోడ్ గ్రామంలో వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ఆవివారం హోమం నిర్వహించారు. గ్రామంలో హోమాలు, యజ్ఞాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే గ్రామం సుభిక్షంగా ఉంటుందని పురోహితుల సూచన మేరకు గ్రామంలో హోమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి బాధ్యులు భీమన్న, రమేష్, రేవన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ ఆలయంలో భక్తుల సందడి

**మనూర్, జులై 2, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీనల్లపోచమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తుతో సందడిగ మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో మండలంతో పాటు పరిసర గ్రామాలు, కర్నాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పిల్లలతో ఆలయానికి చేరుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌లు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి

**చిన్నశంకరంపేట, జూలై 2, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కేంద్రంలో నేడు బిజెపి పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చిన్నశంకరంపేటలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది బిజెపినే అని, ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రాజు, ఎన్‌ఎల్ నాగరాజు, సురేష్‌గౌడ్, దశరథం, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, జూలై 2, ప్రభాతవార్త:** మండల పరిధి శాలిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సిద్దిరాంలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషం తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని పంపగా పార్టీ నాయకులు రమెష్ వారికి అందించారు. వెంకటేశం, నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు పరిశీలించిన ఎంపిపి

**హుస్నాబాద్ రూరల్, జూలై 2, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డ నుండి మీర్జాపూర్ మార్గం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఆదివారం రోజున ఎంపిపి లకావత్ మానససుభాష్ జిల్లలగడ్డ సర్పంచ్ స్వరూపలింగానాయక్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ నిర్మిస్తున్న పనిలో కాంట్రాక్టర్ నాణ్యత పాటించడంతో పాటు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.



బ్రిడ్జి పనులు పరిశీలిస్తున్న ఎంపిపి మానససుభాష్

# గజ్వేల్‌లో ఘనంగా బోనాల పండుగ

### -మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న జెడ్‌పి చైర్‌పర్సన్, ఎఫ్‌డిసి చైర్మన్

**గజ్వేల్, జులై 2 (ప్రభాతవార్త):** ఆషాడమాసాన్ని పురస్కరించుకొని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గల మహంకాళి అమ్మవారికి ఆదివారం బోనాల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని పలు వార్డులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో డప్పుచప్పుళ్ళ మధ్య బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా బోనాల పండుగను పురస్కరించుకొని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మ అమ్మవారికి బోనం సమర్పించారు. అలాగే ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, మాజీ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ భూంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి బోనాల మహోత్సవంలో పాల్గొని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, స్థానిక కౌన్సిలర్లు రజితగౌడ్, బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, షహనాజ్ సమీర్, బొగ్గుల సురేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, సుంకరి బాల్‌కుమార్, మురళి, అఖిల్, తలకొక్కుల లక్ష్మణ్, జంగం రమేష్, కొండపోచమ్మ డైరెక్టర్ గోలి సంతోష్, ఏడెల్లి శ్రీనివాస్, కొమురవెళ్ళి శంకరయ్య, ఉమామహేశ్వరాలయం చైర్మన్ కాల్వ శ్రీధర్‌రావు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి మురళి, టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్‌సి. సంతోష్, కెసిఆర్ యువసేన అధ్యక్షుడు గాడిపల్లి అనూఫ్, నర్సింలు, వసీంఖాన్ పాల్గొన్నారు.



బోనం ఎత్తుకున్న జెడ్‌పి చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ



మాట్లాడుతున్న సబేఇంద్రన్

## పార్టీకి బూత్ కార్యకర్తలే వెన్నుముక

**హుస్నాబాద్, జూలై 2, ప్రభాతవార్త :** పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నుముక అని బిజెపి అల్పకాలిక విస్తారిక్ సబే ఇంద్రన్ అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని 8,13వ బూత్‌లలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు బాలు,భూక్యానాయక్‌ల అధ్యక్షతన కార్యకర్తలతో మేరా బూత్ సబ్‌సే మజ్ బూత్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి హాజరై బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడుతూ బూత్ స్థాయిలో జరిగే కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాంప్రసాద్, కుమారస్వామి, కిషోర్, అజయ్ కుమార్, నాగరాజు, తిరుపతి, లింగమూర్తి వెంకటేశ్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

**హుస్నాబాద్, జూలై 2,ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన మిడిదొడ్డి బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్న విషయం తెలుసుకున్న తన 10వ తరగతి 1996-97 పూర్వ విద్యార్థులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. తలాకొంత జమ చేసి ఆదివారం రోజున తక్షణ సహాయంగా రూ 20వేలతో పాటు 50కిలోల బియ్యం అందజేసి ఆ కుటుంబానికి ధైర్యం నింపారు.

## క్రీడా పాఠశాలల్లో అడ్మిషన్లకు నేడు, రేపు క్రీడా పోటీలు

**అక్కన్నపేట, జూలై 2, ప్రభాతవార్త :** క్రీడా పాఠశాలల్లో 4,5వ తరగతి ప్రవేశాలకు నేడు,రేపు(సోమ,మంగళవారాల్లో) అక్కన్నపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మొగుళ్ళ నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆసక్తి గల విద్యార్థులను తమ తల్లితండ్రులు వారి జనన ధృవీకరణ పత్రాలతో పోటీలకు తీసుకురావాల్సిందిగా సూచించారు. పూర్తి వివరాలకు 9441925 763 నంబర్‌కు సంప్రదించాలన్నారు. అడ్మిషన్ల కొరకు నిర్వహించే పోటీలు నేడు (సోమవారం) 10 గంటలకు ప్రారంభమౌతాయన్నారు.

## శ్రీమల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు

**నర్సాపూర్ రూరల్, జూలై 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీకేతకి భ్రమరాంబికా సహిత మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు, రుద్రాబిషేకం నిర్వహించారు. ఈ పూజలు ఆలయ నిర్మాణ దాత నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వోల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి, వేద పండితులు హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య స్వామికి రుద్రాభిషేకం, నమకం,చమకం, పత్రి పూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పురుషుల పొదుపు సంఘం నూతన కార్యవర్గం

**హుస్నాబాద్ టౌన్, జూలై 2, ప్రభాతవార్త :** పట్టణంలోని నాలుగవ వార్డులో బాలాజీ పురుషుల పొదుపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా నేతి రవిందర్, ఉపాధ్యక్షులుగా సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జంపయ్యయాదవ్, సహాయ కార్యదర్శిగా ముక్కెర రమేష్‌యాదవ్, కోశాధికారిగా శ్రీనివాస్‌యాదవ్, ప్రచార కార్యదర్శిగా రాజుయాదవ్, కార్యవర్గ సభ్యులుగా బాలకృష్ణ, సతీష్, అఖిల్, ప్రశాంత్‌తో పాటు సంఘం గౌరవ అధ్యక్షుబొగా జెట్టి రవి, సలహాదారులుగా చంద్రయ్యయాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన పాలకవర్గానికి సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించారు.



నూతన అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

## ముగిసిన మాజీ సర్పంచి నర్సింగరావు అంత్యక్రియలు

**నర్సాపూర్ రూరల్, జూలై 2, ప్రభాతవార్త:** సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచి హనుమంతు నర్సింగరావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నగరంలోని ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మూడు రోజుల క్రితం స్వర్గస్తులైన విషయం పాఠకులకు విదితమే. కాగా నర్సింగరావు కుమారుడు విదేశాల్లో ఉన్నందున ఆయన అంత్యక్రియలు ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ముదిరాజ్ శ్మశానవాటికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ చంద్రాగౌడ్, మున్సిపల్ చైర్మన్ మురళియాదవ్, టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అశోక్‌గౌడ్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు బిక్షపతి తదితరులు హాజరయ్యారు. నర్సింగరావు పెద్ద కుమారుడు హనుమంతు వెంక రమణారావు అంత్యక్రియలను ముదిరాజ్ శ్మశానవాటికలో అశేష జన వాహిని మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు మల్లేష్‌యాదవ్, జగదీశ్వర్, శ్రీనివాస్, హబీబ్‌ఖాన్, నగేష్, ఆంజనేయులు గౌడ్, రమేష్,రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నా మాటల్ని వక్రీకరించారు

### కంట తడిపెట్టుకున్న సర్పంచ్ బండమీది బాలమణి



మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్

**దుబ్బాక, జులై 2, ప్రభాతవార్త :** నాపై కక్షగట్టి నా మాటల్ని వక్రీకరించి కొంత మంది నేను మాట్లాడింది కాకుండా నేను మాట్లాడంది సోషల్‌మీడియాలో పోస్టుచేసి నా ప్రతిష్టను దెబ్బతీశారని సర్పంచ్ బండమీద బాలమణి ఆరోపించారు. ఆదివారం స్వగృహంలో ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నామని, ఎవరువచ్చినా వారితోకలసి పనిచేయడం సర్పంచిగా నా బాధ్యత అన్నారు. మండలంలోని మా గ్రామం, ఎమ్మెల్యే రఘునందన్‌రావు స్వగ్రామైన బొప్పాపూర్‌లో ఎమ్మెల్యే సొంత నిధులతో ఎల్లమ్మ గుడి నుండి అకారం లచ్చపేట్ గ్రామం మధ్యలో వరకు మట్టి రోడ్డు పొయ్యడం జరిగింది. క్రమంలో మట్టిపోసిన రోడ్డు చూసి మా గ్రామాభివృద్ధి ఎమ్మెల్యే రఘునందన్ రావు కృషి చేస్తున్నారని తను మాట్లాడాగా కొంత మంది బిజెపి నాయకులు కక్షగట్టి నేను మాట్లాడింది కాకుండా మాట్లాడంది సోషల్‌మీడియాలో పోస్టు చేసి నా ప్రతిష్టకు భంగం కలిగించారని ఆరోపించారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యమని, మా రాజకీయ ప్రయాణం బిఆర్‌ఎస్ పార్టీలోనే నని, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి వెన్నుంటామని వ్యక్త చేశారు. అమాయకురాలైన తనపై కొంతమంది బిజెపి నాయకులు కక్షగట్టారని, బిఆర్‌ఎస్ నుండి తనను తన భర్తయిన మల్లయ్యను దూరం చేయాలనే కుట్ర పన్నారని ఆరోపించారు. దీంతో గ్రామ సర్పంచ్ బాలమణి తీవ్ర మనస్థాపానికి గురై కంటతడి పెట్టుకుంటూ ఆవేదన వ్యక్త చేశారు. లేని పోని ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## కుల వృత్తులకు అండగా ప్రభుత్వం

**మహేశ్వరం, జూలై 02, (ప్రభాతవార్త) :** మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎస్ రెడ్డి గార్డెన్‌లో జరిగిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆత్మీయయ కలయికలతో సంఘం మరింత ధృడమవుతుందని పరస్పరం భావాలు పంచుకునే వేదికగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఒక్కో కులానికి ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తూ గౌడ కులస్తులకు కోకపేట 5 ఎకరాల్లో ఆత్మగౌరవ భవనం నిర్మిస్తున్నారన్నారు. అదేవిధంగా రైతన్నలలాగే, గౌడన్నలకు 5 లక్షల రూపాయల ప్రమా దబీమా సౌకర్యం కల్పించారన్నారు. ఎక్కడికో వెళ్లి గియకుండా, గౌడన్నలకు దగ్గరగా ఉండా లనే చెరువు కట్ట మీద ఈత చెట్లు పెట్టినట్లు, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత సొసైటీలకే ఉందన్నారు. ఆదాయం పెంచుకోవాలని మంత్రి సూచించారు. కుల వృత్తుల వారికి అండగా ఉం డాలని ముఖ్యమంరతి కేసీఆర్ అనేక కార్య క్రమాలు చేపడుతున్నారని అన్నారు. నాడు భ యం భయంగా ప్రభుత్వాల ఆంక్షల మధ్య కల్లు అమ్ముకునే వారని, నేడు నగరం నడి బొడ్డున నీరా కేఫ్‌లు పెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ అండ గా ఉంటున్నారన్నారు. తుక్కుగూడ వరకు మెట్రో ఏర్పాటుతో ఈ ప్రాంతం శేరిలింగంపల్లి నియోజకవర్గం లాగే మరో హైటెక్ సిటీగా మార బోతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్య లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన వనదుర్గా భవాని మాత

**పాపన్నపేట, జులై 2, ప్రభాతవార్త:** ఆషాఢమాసం రెండవ ఆదివారాన్ని పురస్కరించుకుని స్వయంభూవు శ్రీవనదుర్గా భవాని మాతను శాకంబరీ మాతగా వివిధ రకాల కూరగాయలతో అందంగా అలంకరించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పిల్లా పాపలతో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరాపాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇఒ సార శ్రీనివాస్ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, రవివీర్‌కుమార్, సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, వరుణాచారి, రాజు, యాదగిరి, శ్రీకాంత్ తగు ఏర్పాట్లు చేశారు.

**దుర్గామాతకు పల్లకి సేవ...**

వనదూర్గమాతకు పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం రాత్రి పల్లకిసేవ నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించి భజనలుచేస్తూ ఊరేగింపు నిర్వహించారు.





శాకంబరీ రూపంలో పూజలు అందుకుంటున్న వనదుర్గా భవాని మాత, అమ్మ దర్శనానికి బారులుతీరిన భక్తులు



విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆటోలతో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు

## రవాణా సౌకర్యంతో ఉన్నత స్థాయి చదువులు చదువుకోవాలి

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

**గుమ్మడిదల, జులై 2, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం మంబాపూర్ నుండి గుమ్మడిదల వరకు పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కోసం రెండు ఆటోలను ఏర్పాటుచేసి ఎన్ఎంఆర్ యువసేన చేత ప్రారంభించారు. ముంబాపూర్ నుంచి గుమ్మడిదలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని దృష్టికి వారి తల్లిదండ్రులు తీసుకురావడంతో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ముందుకు వచ్చి ఆటోలను ఏర్పాటు చేశారని వారికి నా అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. నా వెన్నంటి ఉండి నా ఉన్నతికి కృషి చేస్తున్న ఎన్ఎంఆర్ యువసేన సభ్యులను నా గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి అండగా నిలుస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్న ఎన్ఎంఆర్ యువసేన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు తను స్థాపించిన యువసేన నుంచి సేవా కార్యక్రమాలు అందటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మీరు ఆశీర్వదిస్తే మరింతగా చేరువై అందరికీ అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ దయానంద్, గుమ్మడిదల మండల ఎన్ఎంఆర్ యువసేన నాయకులు గ్యారల మల్లేష్, తుజాల్‌పూర్ వీరేశ్, జింక గోపాల్, విష్ణు, ముత్యాలు, అశోక్, దేవునిచెరువు నర్సింలు, నల్లవల్లి సురేష్, దోమడుగు నాగరాజు, శంకర్, ప్రకాష్, విజయ్, నర్సింలు, శ్రీకాంత్, ప్రశాంత్, నాగరాజు, అరుణ్, గ్రామ పెద్దలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం



ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందచేస్తున్న ఆత్మకూర్ నగేష్

**సదాశివపేట, జులై 2, ప్రభాతవార్త:** మండలంలోని కోనాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ నిర్మాణానికి తన వంతుగా 50వేల రూపాయలను బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూర్ నగేష్ ఆదివారం ఆలయ కమిటి బాధ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ నగేష్ మాట్లాడుతూ ఆలయాల మన హైందవ సంస్కృతికి చిహ్నాలు అని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఆలయ నిర్మాణానికి చేయుత అందించిన ఆత్మకూర్ నగేష్‌ను ఆలయ కమిటి బాధ్యులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభారాణి సంగమేశ్వర్, రాష్ట్ర టీచర్స్ యూనియన్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు మిట్టప్ప, వీర మల్లేశం, ఉప్పరి రాజు, ఈశ్వరప్ప, సంగప్ప, రియాజ్, నాగేష్, యువసే నాయకులు బక్కప్ప, ప్రసాద్‌గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారికి రూ. లక్ష 116 నగదు

## రూ.2 లక్షల పై చిలుకు వెండి పూజ పాత్రలు అందజేత



స్వామి వారికి నగదు, వెండి పూజ పాత్రలు అందిస్తున్న దంపతులు

**కొమురవెల్లి, జూలై 2, ప్రభాతవార్త :** హైదారాబాద్ గాంధీనగర్‌కు చెందిన డాక్టర్ బొద్దుల రామన్ దేవిక దంపతులు మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి నిత్యాన్నదాన పథకానికి రూ. లక్ష 116, సుమారు రెండు లక్షల 75 వేల విలువ చేసే మూడు కిలలో వెండి పూజ పాత్రలు అదివారం స్వామి వారి సన్నిధిలో అందజేశారు. స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి అందించిన నగదుతో పాటు వెండి పాత్రలు అందజేయడంతో అలయ అధికారులు రశీదు అందజేశారు. కార్యక్రమంలో అలయ ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## జనగర్జనకు తరలిన కాంగ్రెస్ నేతలు

**హుస్నాబాద్ రూరల్, జూలై 2,ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదివారం రోజున ఏర్పాటు చేసిన తెలంగాణ జనగర్జన కార్యక్రమానికి హుస్నాబాద్ కాంగ్రెస్ శ్రేణులు తరలివెల్లారు. వెల్లిన వారిలో ఆ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అనుమండ్ల శ్రీకాంత్‌రెడ్డి, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు బిక్యనాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మారుపాక గణేష్, సీనియర్ నాయకులు బురుగు కిష్టస్వామి, జాల రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.



జనగర్జనకు తరలిన కాంగ్రెస్ నాయకులు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ములుగు, జులై 2 (ప్రభాతవార్త):** రాజీవ్ రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళను కారు ఢీకొట్టడంతో మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ములుగు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మామిడ్యాల ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన ఆలేటి రాజమ్మ(50) అనే మహిళ ములుగు చౌరస్తా వైపు నడుచుకుంటూ వెళ్తుండగా సిద్దిపేట నుండి హైద్రాబాద్ వైపు వెళ్తున్న టిఎస్07 జెఎన్9292 నెంబర్ గల ఆల్టో 800 కారు వెనుక నుండి ఢీకొంది. దీంతో రాజమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి ముగ్గురు కూతుర్లు ఉన్నారు. మృతురాలి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

**వర్గల్, జులై 2 (ప్రభాతవార్త):** ఉరేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. గౌరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్గల్ గ్రామానికి చెందిన ఎండి.మోయిన్‌కు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కూతురు హుస్సేన్ బీ(30)ని కొన్నేళ్ల క్రితం ఎస్‌కె.ఉస్మాన్‌తో వివాహం జరిపించారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొద్ది రోజుల పాటు సాఫీగా సాగిన వారి జీవితంలో ఆర్థిక సమస్యల కారణంగా గొడవలు జరిగేవి. ఈ క్రమంలో శనివారం రాత్రి 9 గంటల సమయంలో భోజనం చేసి పడుకున్నారు. రాత్రి 12.30 గంటల సమయంలో ఉస్మాన్ నిద్రలోనుండి మేల్కొని చూడగా హుస్సేన్‌బీ కనిపించలేదు. దీంతో వెతుకగా వర్గల్ శివారులోని చింతలబస్తిలో గోపాల్‌రెడ్డి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు హుస్సేన్‌బీ చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నట్లు గౌరారం పోలీసులు పేర్కొన్నారు.